నమస్తే తెలంగాణ

# శేరిలింగంపల్లి | కూకట్‌పల్లి | కుత్బుల్లాపూర్



## పార్కును సుందరీకరిస్తాం..



హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డు హైటెన్షన్ లైన్ రోడ్డులోని కిందికుంట పార్కును కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు సోమవారం పరిశీలించారు. వాకింగ్‌ట్రాక్, గోడలపై అందమైన చిత్రాలతో తీర్చిదిద్దుతామన్నారు. ఓపెన్‌జిమ్‌ను కాలనీవాసులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.

- మియాపూర్

## ఆలయాభివృద్ధికి విరాళం



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీనివాసనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి 11వ డివిజన్ బీఆర్‌ఎస్ కార్పొరేటర్ రవికిరణ్ రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. మొత్తాన్ని మరో కార్పొరేటర్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్‌రావుకు సోమవారం ఆలయ ప్రాంగణంలో అందజేశారు. - దుండిగల్

## భాస్కర్‌గౌడ్‌కు డాక్టరేట్



కుత్బుల్లాపూర్,ఆగస్టు12 :తోటివారికి సాయం అందిస్తున్న తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్‌కు పాండిచ్చేరి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ఇచ్చారు. ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో పద్మానగర్ ఫేస్-2నకు చెందిన భాస్కర్‌గౌడ్ యూనివర్సిటీ డైరెక్టర్ గోపికన్న సురేశ్ బాబు చేతుల మీదుగా గౌరవాన్ని పొందారు. సేవలను గుర్తించి అరుదైన గౌరవం దక్కడంపై భాస్కర్‌గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో సేవ చేసేందుకు ముందుకు వెళ్తానన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు భాస్కర్‌గౌడ్‌ను అభినందించారు.



కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ పార్కులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు, జడ్సీ అపూర్వ్ చౌహాన్, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, డీసీ రమేశ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే , కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ్ చౌహాన్, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే.. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్తులు కావాలన్నారు.

### ముంపు సమస్యను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీలోని వన్‌సిటీ అపార్ట్‌మెంట్ ఎదుట వర్షంనీటి ముంపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. కేపీహెచ్‌బీ కాలనీలో పలు సమస్యలను జడ్సీ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వన్‌సిటీ అపార్ట్‌మెంట్, లోధా మెరీడియన్ రోడ్డులో ముంపు సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రక్కనే ఇంకుడు గుంత తీయాలని సూచించారు. మొదటి రోడ్డు, కాలనీ 3, 7వ ఫేజ్‌లలోని దోభీఘాట్‌లలో సమస్యలను పరిష్కరించేలా పనులు చేయాలన్నారు. దీనికి జడ్సీ మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ కాలనీలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దోభీఘాట్‌లలో సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో డీసీ రమేశ్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ శ్రీనివాస్, డీఈ ఆనంద్, ఏఈ సాయిప్రసాద్, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో పర్యటిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్, ఎమ్మెల్యే కృష్ణారావు



బాలానగర్ : బోయిన్ చెరువు సుందరీకరణ అంశాన్ని అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, చిత్రం కార్పొరేటర్ నర్సింహయాదవ్

### హస్మత్‌పేట బోయిన్ చెరువు సుందరీకరణకు కృషి

**- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం**

బాలానగర్ : హస్మత్‌పేట బోయిన్ చెరువు సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్ చెరువు పనులను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించే కార్యక్రమంతో పాటు సుందరీకరణ పనులకు వారు శ్రీకారం చుట్టారు. హస్మత్‌పేట చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించి చెరువు ట్రాక్, రిటైనింగ్‌వాల్, గ్రిల్ ఏర్పాటు, మురుగునీరు చెరువులోకి ప్రవేశించకుండా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గుర్రపు డెక్కను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్ గౌడ్, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్‌రావు, జలమండలి అధికారి శంషేర్, ఇరిగేషన్ అధికారి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు గాయత్రి, శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మన్నె ఉదయ్ యాదవ్, ఇర్ఫాన్, హరినాథ్ పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12 : కూకట్‌పల్లి ప్రాంతంలో 30 ఏండ్లుగా ప్రజా జీవితాన్ని గడుపుతూ... ఈ ప్రాంతంలో అణువణువు తెలిసిన వ్యక్తి... ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరిచేసే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును విమర్శించే స్థాయి వలస నాయకులకు లేదని కేపీహెచ్‌బీ కాలనీ బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేశ్‌రాయ్ ధ్వజమెత్తారు. ఆరు నెలల కిందట పార్టీ మారిన బండి రమేశ్ ఉనికి కోసం పాకులాడుతున్నాడని, గల్లీ నాయకులు యుగేందర్‌రెడ్డి, శివాచౌదరి ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, 90 శాతం పనులు అయిపోయాయి అంటే.. ఇంకా ప్రజా సమస్యలు ఉండవా అని ప్రశ్నించారు.

## భారతీయ సంప్రదాయ కళలకు ప్రతిరూపం

సిటీబ్యూరో, ఆగస్టు 12(నమస్తే తెలంగాణ) : భారతీయ సంప్రదాయ కళలకు ప్రతిరూపంగా, అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ధనీషా ధనపాల్, ఆషిక షణ్ముఖన్ ఆకట్టుకున్నారు. ఆదివారం శిల్పారామంలో జరిగిన నృత్య ప్రదర్శనలో ధనీషా ధనపాల్, ఆషిక షణ్ముఖన్ మనోహరమైన నృత్యప్రదర్శనతో మోహినియాట్టం, భరతనాట్యం ఆసక్తిగా సాగింది. ధనిషా మోహినీయాట్టంలోని లాస్య సూక్ష్మకళను ప్రదర్శించగా, ఆషిక డైనమిక్ భరతనాట్యంతో తాండవ శక్తిని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా భారతీయ, శాస్త్రీయ నృత్య కళను పరిరక్షించేలా, ఎంతో గొప్పనైనా సాంస్కృతిక వారసత్వాన్ని చాటేలా నృత్యప్రదర్శన వేడుకగా సాగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) ఈ విధంగా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 45, బెండ 28, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 60, కాకర 32, బీర 35, క్యాబేజీ 25, ఫ్రెంచ్ బీన్స్ 50, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 35, చిక్కుడు 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 50, ఆలు 37, కీరా 25, దోస 15, సొరకాయ 11, పొట్లకాయ (1) 15, కందగడ్డ 45, ఉల్లిపొరక 45 , ఉల్లిగడ్డ 39, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటి (1) 8 నుంచి 10, చామగడ్డ 40, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 55, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 40 నుంచి 50, మునగకాయ(1) 6 నుంచి 8, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 280, చింతపండు 140, కరివేపాకు 60గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు



కూకట్‌పల్లి అస్‌బెస్టాస్ కాలనీలో ప్రజా సమస్యలపై పాదయాత్రలో కార్పొరేటర్ సత్యనారాయణ, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12 : కాలనీలు, బస్తీల్లో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం కూకట్‌పల్లి డివిజన్‌లోని అస్‌బెస్టాస్ కాలనీలో ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. కాలనీలో రోడ్లను బాగుచేయాలని, చెత్తచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా మార్చాలని, విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్లపై గుంతలను పూడ్చాలని, పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలన్నారు. ముఖ్యంగా దోమలను లార్వా దశలోనే నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో జలమండలి ఏజీఎం అమీరుద్దీన్, నరేశ్, సుజాత, సూర్యం, స్థానిక నాయకులు నరేశ్, రఫీక్, స్వప్న, కృష్ణారెడ్డి, మున్నా, దీపక్ పాల్గొన్నారు.

### సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

బాలానగర్ , ఆగస్టు 12 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో డ్రైనేజీ, రోడ్డు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. సోమవారం పలు కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్డు సమస్యలను స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించి తక్షణమే పరిష్కారించాలని జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు సూచించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై స్థానికుల నుంచి ఫిర్యాదు రాకముందే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారి తేజ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, కాలనీవాసులు రామకృష్ణ చలం, మూర్తి, కృష్ణారావు, నజీర్, షేక్ అన్వార్, రమ్య, ప్రియ, లక్ష్మి, ఉమ పాల్గొన్నారు.



కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహా యాదవ్

## వేడుకగా హనుమాన్ కావడి యాత్ర



ఆధ్యాత్మికతతో ఐక్యత, శాంతి పెరుగాలని భక్తులు కోరారు. జగద్గిరిగుట్ట రింగుబస్తీ హనుమాన్ ఆలయంలో సోమవారం మనోకామ్నయాత్ర సందర్భంగా విశేష పూజలు జరిగాయి. కార్పొరేటర్ జగన్ హాజరై కావడి యాత్రలో పాల్గొన్నారు. ప్రధాన రహదారుల్లో పాదయాత్ర జరిపి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పున్నారెడ్డి, పాపుల్‌గౌడ్, ఉత్తర భారతీయ భక్తులు పాల్గొన్నారు.

- జగద్గిరిగుట్ట

## ఫ్రీ లెఫ్ట్‌నకు ప్రాధాన్యత ఇవ్వాలి



రహదారి విస్తరణపై సూచనలిస్తున్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, ఆగస్టు 12 : ఫ్రీ లెఫ్ట్‌నకు ప్రాధాన్యత ఇవ్వాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నెమ్మదించే ప్రాంతాలను గుర్తించి విస్తరించటం కీలకమైన కూడళ్లలో ఫ్రీ లెఫ్ట్‌లను పునరుద్ధరించే పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. జోన్ పరిధిలోని క్యూ మార్ట్ , రోలింగ్ హిల్స్ రోడ్ , మహారాజా జంక్షన్ , బయో డైవర్సిటీ జంక్షన్, రాడిసన్ హోటల్ జంక్షన్ , శిల్పా లే అవుట్ ఫ్లై ఓవర్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. జడ్సీ మాట్లాడుతూ.. రహదారుల విస్తరణ, ఫ్రీ లెఫ్ట్‌ను అభివృద్ధి పరచాల్సిన ప్రాంతాల్లో ఏడెనిమిది విద్యుత్ స్తంభాలున్నట్లు క్షేత్రస్థాయిలో గుర్తించామని, కొన్నింటిని తరలించినట్లు, మిగిలిన వాటిని జాప్యం లేకుండా ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ చేయాలని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో లో వాల్ పెయింటింగ్, స్ట్రీట్ ఫర్నీచర్ ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు త్వరలో పనులను ప్రారంభిస్తామని జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. శానిటేషన్ పనులను మరింత మెరుగు పరచాలని ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన వెంట అధికారులు మల్లికార్జున్, రమేశ్ ఉన్నారు.

## తిరంగా ర్యాలీ



స్వాతంత్ర్య స్ఫూర్తిని పంచడంలో మహిళలది కీలకపాత్ర అని బీజేపీ నాయకులు అన్నారు. పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం షాపూర్‌నగర్ నుంచి ఐడీపీఎల్ చౌరస్తావరకు జాతీయ జెండాలతో ద్విచక్రవాహన ర్యాలీ తీశారు. పార్టీ జిల్లా, అసెంబ్లీ కన్వీనర్లు మల్లారెడ్డి, శేఖర్‌యాదవ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రతి ఇంటా జాతీయజెండా ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలు జరుపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లామహిళా నాయకులు స్వప్న, అలివేలు, అరకల సుధ పాల్గొన్నారు.

- జగద్గిరిగుట్ట

## ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదులు



ఫతేనగర్ డివిజన్ సమస్యను పరిష్కరించాలని జడ్సీ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 12 : ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జడ్సీ అపూర్వ్ చౌహన్ తెలిపారు. సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 29 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 9, ఇంజినీరింగ్ విభాగానికి 11, శానిటేషన్ విభాగానికి 3, ఎలక్ట్రికల్ విభాగానికి 2, ఎంటామాలాజీ విభాగానికి 1, యూబీడీ విభాగానికి 2, ప్రాజెక్ట్ విభాగానికి 1 ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి... ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, సీపీ ఉమాదేవి, ఎస్‌డబ్ల్యూఎం డీసీ మోహన్‌రెడ్డి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### జంట సర్కిళ్ల కార్యాలయంలో..

కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 2 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీలు కృష్ణయ్య, రమేశ్ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 1 ఫిర్యాదు ( ఇంజినీరింగ్ విభాగం) రాగా... మూసాపేట సర్కిల్ పరిధిలలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 1ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ - గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 21 సమస్యలపై ఫిర్యాదులు అందిన్నట్లు డీసీలు మల్లారెడ్డి, నర్సింహ తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్‌లో 2, ఇంజనీరింగ్ సెక్షన్‌లో 8, శానిటేషన్ 1, ఎంటామాలజీ 1 రాగా గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ 1, టౌన్‌ప్లానింగ్ 2 చొప్పున ఫిర్యాదులు అందిన్నట్లు తెలిపారు. కాగా ఆయా విభాగాల అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ నర్సింహ

### ఫతేనగర్ డివిజన్ సమస్య పరిష్కరించాలి

బాలానగర్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు. సోమవారం మూసాపేటలోని కూకట్‌పల్లి జడ్సీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గౌతంనగర్ శ్మశాన వాటికలో పెండింగ్‌లో పనులను పూర్తి చేయడం కోసం రూ. 2 కోట్లు కేటాయించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. భరత్‌నగర్ కాలనీ ఎల్ఐజీ, దీన్‌దయాల్ నగర్, జవహర్‌నగర్ కాలనీ, గౌతంనగర్ పాత విమానాశ్రయం రోడ్డు పనులను చేపట్టడం కోసం కావాల్సిన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు గాను జోల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 12: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఎస్సీ, బీఏ, బీకాం, బీబీఏ కోర్సుల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలతో వన్‌టైం చాన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## కామర్స్ విభాగం హెడ్‌గా ప్రొ.గంగాధర్



ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 12: ఓయూ కామర్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ఎం.గంగాధర్ నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఎనిమిది దశాబ్దాల్లో తొలిసారి ఎస్టీ (ఎరుకల) సామాజికవర్గానికి చెందిన వ్యక్తి హెడ్‌గా బాధ్యతలు స్వీకరించడం విశేషం. కార్యక్రమంలో మాజీ హెడ్ ప్రొఫెసర్ చెన్నప్ప, బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణచైతన్య, ప్రొఫెసర్లు ఐ.శేఖర్, నరేశ్‌రెడ్డి, ప్యాట్రిక్, సీవీ రంజని, కవితాదేవి, డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్. డాక్టర్ బి.సంధ్య, డాక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు ప్రొఫెసర్ గంగాధర్‌ను అభినందించారు.

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన



డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు, ఎస్సై సత్యనారాయణ,డ్రగ్స్ నివారణ కమిటీ సభ్యులు

దుండిగల్, ఆగస్టు12 : మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని బాచుపల్లి పీఎస్ ఎస్సై సత్యనారాయణ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్‌లోని విజ్ఞాన్ బోట్రీ స్కూల్ ప్రాంగణంలో విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ తీసుకోమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మిషనరీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపర్మెంట్ వారు ప్రభుత్వ సలహా మేరకు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్, డ్రగ్స్ నివారణ కమిటీ సభ్యులు శ్రీనివాస్, జార్జిప్రసన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులు పరిశీలన




ఆల్విన్ కాలనీ డివిజన్ ఉషా ముళ్లపూడి దారిలో ఎల్లమ్మ చెరువు వద్ద చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ సోమవారం ఏఈ శ్రావణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలను కలిపే అత్యంత ప్రధాన రహదారిగా వినియోగంలో ఉందని విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని జాప్యం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో శివరాజ్, భాస్కర్, సంతోష్, ఉమేశ్, రవికుమార్ పాల్గొన్నారు.

- మియాపూర్

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

బాలానగర్ , ఆగస్టు 12 : ఫుట్‌పాత్‌పై అపస్మారక స్థితిలో పడిఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఐడీపీఎల్ కాలనీ డీమార్ట్ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై అపస్మారక స్థితిలో పడిఉన్న గుర్తుతెలియని యాచకుడిని 108 అంబులెన్స్ సిబ్బంది గుర్తించారు. సదరు యాచకుడిని వాహనంలో తీసుకొని బాలానగర్ పీఎస్‌కు తీసుకువచ్చారు. పోలీసుల సహకారంతో చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.


## అంతర్జాతీయ యువజన దినోత్సవం



మాదాపూర్ : అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కల్లం అంజిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హెచ్‌సీయూ ఆంగ్ల శాఖాధిపతి ఆచార్య మురళీ మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. యువత అంటేనే ఎనర్జీ అని, మెరుపు వేగం, చేతల్లో చురుకుదనం, తలుచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వారి సొంతమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా ముదునూరి నాగమణి నియమితులయ్యారు. సోమవారం మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కన్వీనర్ డా.ఎస్.మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్‌యాదవ్‌లు నాగమణికి నియామకపు పత్రం అందజేశారు. - దుండిగల్



మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మదనాచారి, ఓబీసీ ప్రెసిడెంట్ సత్యం శ్రీధర్, సంతోష్‌బాబు, ఇతర నాయకులు సోమవారం కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సురేశ్, రాకేశ్, బుజ్జి, రాజశేఖర్, పరమేశ్, రవి, జైసింగ్ పాల్గొన్నారు. - మియాపూర్

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA : AT HYDERABAD**
**Crl.P.No. 9384 of 2023**
**Against**
**F.I.R.No. 226 of 2017**
Between:
C. Koteshwar Rao, S/o. Kondaiah ... Petitioner/Accused
And
A. Siva Prasad ... Respondent
**COURT NOTICE**
A. Siva Prasad, S/o Late Adikesavulu, H.No. 33/A, MIT Shalivahana Nagar, Kukatpally, KPHB, Cyberabad.
... Respondent No.2
Please Take notice that the Sri. C. Koteshwara Rao, S.I. of Police, has filed Crl.P. No. 9384 of 2023 before Hon'ble Court For the State of Telangana against F.I.R No. 226 of 2017 Petbasheerabad P.S. The Hon'ble Court has permitted to cause paper publication by way of substituted service to you that the case is directed to be listed for admission on 05.09.2024 at 10.30 am with material evidence before the Hon'ble High Court and you make necessary arrangements for appearing in person or through Counsel on the said date.
(BY THE ORDER OF THE COURT)
Sd/- **V. Ravichandran,** Advocate
Flat No. 301, Road No.3, R.R. Star Homes, Film Nagar, Hyderabad-500033
Cell: 9948436335